

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 520.30 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 825.20 అడుగుల వద్ద ఉంది.



జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

బాపట్ల అర్బన్ : రేపల్లె ఏబీఆర్ కళాశాలలో 30న నిర్వహించే మెగా జాబ్ మేళా వాల్‌పోస్టర్‌లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జేసీ సీహెచ్ శ్రీధర్ సోమవారం ఆవిష్కరించారు.



కనులపండువగా ఉరుసు

ఇబ్రహీంపట్నం: కొండపల్లి షాబూఖారీ దర్గా ఉరుసు మహోత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. సోమవారం గంధం ఊరేగింపు వైభవంగా జరిగింది.

న్యూస్‌రీల్

జీడీసీఎంఎస్ పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (జీడీసీఎంఎస్) పాలకవర్గం పదవీకాలాన్ని ఆరు మాసాల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 21వ తేదీవరకు పదవీ కాలం ఉండగా.. దానిని జూలై 21వ తేదీవరకు పొడిగిస్తూ సహకార శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు. నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జి కమిటీ చైర్‌పర్సన్‌గా యార్లగడ్డ భాగ్యలక్ష్మి, సభ్యులుగా ఎ.వెంకటశివ, ఎ.వి జయ భాస్కరరెడ్డి, పి.బాలగురవమ్మ, పి.ఆదినారాయణ, దాసరి రాజు, కుర్రా పాములు ఉన్నారు. ఈ మేరకు కన్నావారితోట లోని జీడీసీఎంఎస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం భాగ్యలక్ష్మి చైర్‌పర్సన్‌గా తిరిగి బాధ్యతలు స్వీకరించారు. జీడీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ డి.హరిగోపాలం, కార్యాలయం మేనేజర్ కె.శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

75 మంది ఎస్‌ఐలు బదిలీ

నగరంపాలెం: గుంటూరు రేంజ్ పరిధిలో 75 మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు ఉత్తర్వులు జారీచేశారు. గుంటూరు జిల్లాలో 16, పల్నాడు జిల్లాలో 7, బాపట్ల జిల్లాలో 8, ప్రకాశం జిల్లాలో 20, ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లాలో 17, తిరుపతి జిల్లాలో ఏడుగుర్ని బదిలీ చేశారు.

యార్డులో 1,15,589 బస్తాల మిర్చి



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం 1,15,589 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,04,121 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి రూ.20,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 21,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.12,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 52,793 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

దుర్గమ్మ సన్నిధిలో ఆంధ్ర నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో విజయవాడకు చెందిన శ్రీనటరాజ నృత్యాలయంకు చెందిన పలువురు చిన్నారులు ప్రదర్శించిన ఆంధ్ర నాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ఎదుట కళావేదికపై నృత్యాలయానికి చెందిన అంజలి, పూజిత, హేమ, రేష్మా, పూజ, భవ్యశ్రీ, శ్రావణిలతో పాటు పలువురు చిన్నారులు పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చారు. అనంతరం చిన్నారులకు అమ్మవారి దర్శనం కల్పించిన ఆలయ అధికారులు ప్రసాదాలు అందచేశారు.

రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

చిలకలపూడి(మచిలీపట్నం): తుపానుకు దెబ్బతిన్న వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు తగిన న్యాయం చేస్తామని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశపు హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వరి కుప్పలను నూర్పిడి చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కొంత మంది రైతులకు ధాన్యం బకాయిలు రావాల్సి ఉందని కమిటీ సభ్యులు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై జేసీ స్పందిస్తూ సేకరించిన ధాన్యానికి ఇప్పటి వరకు రూ.637 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమచేశామన్నారు. సాంకేతిక సమస్యల వల్ల పెండింగ్‌లో ఉన్న నగదును త్వరలో జమ చేస్తామని స్పష్టం చేశారు.వ్యవసాయ సలహామండలి సభ్యులు శ్రీకాకోళపు నాగేశ్వరరావు, పట్టపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆమెదే ఆధిక్యం

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్ల తుది జాబితా విడుదలైంది. ఈదఫా పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈమేరకు జిల్లా కలెక్టర్ ఓటర్ల తుది జాబితా విడుదల చేశారు.

జిల్లాలో ఓటర్ల తుది జాబితా విడుదల

- పల్నాడు జిల్లాలో మొత్తం ఓటర్లు 17,12,829 మంది
- పురుషుల కంటే మహిళలు 38,233 మంది అధికం
- 1926 పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఏర్పాటు
- నామినేషన్ ప్రక్రియ వరకు ఓటరు లిస్టులో మార్పులు చేర్పులకు అవకాశం
- ప్రతి బుధవారం కలెక్టరేట్‌లో 'డయల్ యువర్ కలెక్టర్'
- ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కలెక్టర్ శివశంకర్ విజ్ఞప్తి



రాజకీయ పార్టీల ప్రతినిధులకు నూతన ఓటరు జాబితాలను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: జిల్లాలో సోమవారం విడుదల చేసిన ఓటర్ల తుదిజాబితాలో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్యే అధికంగా నమోదయింది. ఈమేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్ వివరాలు వెల్లడించారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 17,12,829మంది ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రత్యేక సారాంశ సవరణ – 2024 కార్యక్రమం ద్వారా కూర్పు చేసిన తుది ఓటరు జాబితా ప్రకటించి ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచినట్లు వెల్లడించారు. స్థానిక మున్సిపల్ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జిల్లాలో 1,11,178 మందిని నూతన ఓట ర్లుగా నమోదు చేయగా 1,03,788 ఓట్లు తొలగించడం జరిగిందన్నా రు. అందులో మృతిచెందిన వారి ఓట్లు 60,678, బదిలీ అయిన ఓట్లు 30,907, పునరావృతమైన ఓట్లు 12,203 ఉన్నాయన్నారు. వి.వి.ప్యాట్స్ 130 శాతం అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలోని 1926 పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సౌకర్యాలైన ఫర్నీచర్, లైట్లు, దివ్యాంగులకు ర్యాంప్‌లు, మరుగుదొడ్లు, తాగునీరు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ ప్రక్రియ వరకు ఓటరు లిస్టులో మార్పులు చేర్పులు ఉంటాయన్నారు. జిల్లాలో 26,083 మంది దివ్యాంగులు ఓటర్లుగా నమోదయ్యారన్నారు. జన వరి 22న మదర్‌రోల్ ఏర్పాటు చేయడంతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారికి నియోజక వర్గాలవారీగా అందజేశామన్నారు. రానున్న సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి తగిన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. వినాయకం పాల్గొన్నారు.

'డయల్ యువర్ కలెక్టర్'...

ప్రతి బుధవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఎన్నికల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్‌లో డయల్ యువర్ కలెక్టర్ నిర్వ హిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. 08647- 7252999 నంబరుకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని కోరారు.

నియోజకవర్గాల వారీగా తుది జాబితా

నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	థర్డ్ జెండర్స్	మొత్తం
పెదకూరపాడు	1,12,021	1,16,897	18	2,28,936
చిలకలూరిపేట	1,07,438	1,16,934	49	2,24,421
నరసరావుపేట	1,11,756	1,17,748	29	2,29,533
సత్తెనపల్లి	1,17,108	1,21,955	14	2,39,077
వినుకొండ	1,29,520	1,30,764	22	2,60,306
గురజాల	1,32,131	1,39,104	42	2,71,277
మాచర్ల	1,27,266	1,32,031	22	2,59,277
మొత్తం	8,37,200	8,75,433	196	17,12,829

అత్యధిక ఓటర్లు గల నియోజకవర్గం
గురజాల (2,71,277 మంది)
అత్యల్ప ఓటర్లు
చిలకలూరిపేట (2,24,421 మంది)



కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్

గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

కలెక్టర్ ఎల్.శివశంకర్

నరసరావుపేట: జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో చేయాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. గతేడాది గత గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నామని అదే తరహాలో అధికారులు వారికి కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహిస్తూ ఈ ఏడాది సైతం విజయవంతం చేయాలని తెలిపారు. డీఎస్‌ఏ స్టేడియంలో నిర్వహించే పోలీస్ పెరేడ్‌ను సిద్ధం చేయడంతో పాటు పోలీస్ బ్యాండ్, జెండా ఆవిష్కరణ వేదిక, బందోబస్తు, తదితర అంశాలకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా విద్యాశాఖ సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, మార్కెటింగ్, డ్వామా, పీఆర్, డీపీఓ, హౌసింగ్, టిడ్కో, పుడా, విద్య, డీఆర్‌డీఏ, మెప్మా, ఆర్‌డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, హెల్త్ తదితర శాఖలు సమన్వయంతో ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాట్లకు ప్రణాళిక ప్రకారం రూపొందించి సిద్ధం చేయాలన్నారు. మెరిటోరియస్ సర్టిఫికెట్ల కోసం 24 సాయంత్రంలోపు ఆయా శాఖలకు సంబంధించి పేర్లను జిల్లా రెవెన్యూ అధికారికి పంపించాలన్నారు. అవార్డు గ్రహీతలు సాధించిన పనితనం గురించి సంక్షిప్తంగా తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. మైదానం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గణతంత్ర వేడుకల సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

108 అర్జీలు స్వీకరణ..



మహిళ సమస్య ఆలకిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

నరసరావుపేట: జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమానికి 158 అర్జీలు వచ్చాయి. స్వీకరించిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులు జిల్లా నలుమూలల నుంచి హాజరై వినతుల రూపంలో అందజేశారు. వారందరికీ రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సభ్యులను ఘనంగా సత్కరించారు. జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మానస భజరే..శ్రీరామం

ఊళ్లన్నీ అయోధ్యలయ్యాయి..

ఇళ్లన్నీ రామ మందిరాలుగా మారాయి
ఊరూరా భక్తిభావం పెల్లుబికింది
ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది
ప్రతి ఇంటా ప్రమిదల ప్రజ్వలన..
శ్రీరామ జయ జయ రామ అంటూ
ఇళ్లపై హనుమంతుడి జెండాల రెపరెపలు
రహదారులకు తోరణాల్లా శోభాయాత్రలు
వీనుల విందుగా, కనుల పండువగా
'తారకనామం దశరథ రామం
మానస భజరే..శ్రీరామం
రామ రామ సీతారామ...' అంటూ
అంతటా భజనలు, శ్లోకాలు, సంకీర్తనలు
రామనామంతో మార్మోగిన ఆలయాలు
అయోధ్యలో బాల రాముడు
అందరి హృదయాల్లో బాల రాముడు
అక్కడ విగ్రహ ప్రతిష్ట కర్తగా ప్రధాని
ఇక్కడ రాముని సేవలో తరించిన జనత
అభిజిత్‌లగ్నంలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట
చూసిన కనులదే భాగ్యమంటూ
84 సెకన్లపాటు విప్పారిన నేత్రాలు..
ఉప్పొంగిన హృదయాలు...
అయోధ్యరాముడి తొలి దర్శనం
'అదృష్ట'నీయం..



అమరావతిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



గురజాల శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న మహిళలు



నరసరావుపేటలో శ్రీరామ ప్రాణప్రతిష్ట వీక్షిస్తున్న దృశ్యం



సత్తెనపల్లిలో శ్రీరాముడి చిత్రపటం ఊరేగింపులో నారాయణ సేవ నగర సంకీర్తన బృందం



నరసరావుపేటలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి



రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి విడదల రజిని

సుఖసంతోషాలే రామరాజ్యానికి చిహ్నం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

నెహ్రూనగర్: ఎక్కడైతే సిరిసంపదలు, సుఖసంతోషాలు ఉంటాయో అక్కడ రామరాజ్యం ఉన్నట్లుగా భావిస్తారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్టా మహోత్సవం సందర్భంగా రామాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొరిటెపాడు ప్రాంతంలోని అన్ని రామాలయాలకు మంత్రి విడదల రజిని హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామరాజ్యం లాంటి పరిపాలన అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. భారతదేశం మొత్తం ఏకకాలంలో ఉత్సవాలు జరగడం దేశ ఏకత్వానికి నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు. మంత్రి వెంట ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రూ.3 కోట్లతో అత్యాధునిక ఐసీయూ

- జీజీహెచ్‌లో జిల్లాలోనే అతిపెద్ద ఇంటెన్సివ్ కేర్ యూనిట్
- నేడు ప్రారంభించనున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



ప్రారంభానికి సిద్ధమైన ఐసీయూ

గుంటూరు మెడికల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల పెద్ద ఆసుపత్రిగా పేరు గడించిన గుంటూరు జీజీహెచ్‌లో మొట్ట మొదటి సారిగా అతిపెద్ద ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ) నిర్మాణం జరిగింది. సుమారు రూ.3 కోట్లతో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో నిర్మాణం చేశారు. మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చేతుల మీదుగా ఐసీయూ ప్రారంభం కానుంది.

ఐసీయూ కీలకం..

ప్రాణాపాయ స్థితిలో చికిత్స అందించి రోగుల ప్రాణాలు కాపాడేందుకు ఐసీయూ, వెంటిలేటర్ వైద్యసేవలు చాలా ముఖ్యం. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఒక్క రోజుకు ఐసీయూలో చికిత్స అందించినందుకు రూ. 50వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు అవుతోంది. అలాంటి ఖరీదైన అత్యవసర వైద్యసేవలను పేదప్రజలకు పూర్తి ఉచితంగా అందించేందుకు గుంటూరు జీజీహెచ్ సిద్ధంగా ఉంది. ఒక్కొక్కటి రూ.13 లక్షలు ఖరీదుచేసే వెంటిలేటర్లు 15, ఒక్కొక్కటి రూ.లక్ష ఖరీదు చేసే మానిటర్స్ 25, ఒక్కొక్కటి రూ. 27వేలు ఖరీదు చేసే సిరంజి పంప్స్ 25, ఐసీయూ కాట్స్ 25, ఒక్కొక్కటి రూ. 6 లక్షల ఖరీదు చేసే హైఫ్రీక్వెన్సీ నాజల్ క్యాన్‌ల మిషన్లు 5 అత్యాధునిక ఐసీయూలో అందుబాటులో ఉన్నాయి.

జీజీహెచ్‌పై ప్రత్యేక శ్రద్ధ..

గుంటూరు జీజీహెచ్‌పై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధపెట్టి కోట్లాది రూపాయల వైద్య పరికరాలు ఆస్పత్రికి మంజూరు చేశారు. రాష్ట్రంలో ఏ ఆస్పత్రికి లేని విధంగా ఈ ఏడాదిలో రూ.25 కోట్లు ఖరీదు చేసే పెట్ సీటీ స్కాన్ వైద్య పరికరం, రూ.4 కోట్లు ఖరీదైన సీటీ స్కాన్ వైద్య పరికరం, ఇతర వైద్య పరికరాలు మంజూరు చేశారు. సర్వీస్ బ్లాక్ నిర్మాణం కోసం రూ.7.5 కోట్లు, కాకుమానువారితోట హాస్పటల్ ప్రహరీ కోసం రూ.3.5 కోట్లు సీఎం మంజూరు చేశారు. ఆస్పత్రి మరమ్మతుల కోసం ఇటీవల కాలంలో రూ. 5 కోట్లు మంజూరు చేశారు.

కార్పొరేట్ వైద్యసేవలు పూర్తి ఉచితంగా...



పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు ఉచితంగా అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం గతంలో ఎన్నడూలేని విధంగా జీజీహెచ్‌కు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుంది. తాజాగా ఐసీయూ నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు, వైద్య పరికరాలు ఇవ్వటంతో 25 పడకలతో ఆధునిక ఐసీయూ నిర్మాణం చేశాం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, హెల్త్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, డీఎంఈ డాక్టర్ నరసింహం, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే ముస్తఫా జీజీహెచ్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు.

– డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్, జీజీహెచ్ సూపరింటెండెంట్

SAKSHI MEDIA GROUP
www.sakshi.com
పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులలో, మీ బంధుమిత్రులలో, మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా! అయితే వారికి తీపి గుర్తుగా సాక్షి ద్వారా తెలియజేయండి పదవీ విరమణ శుభాకాంక్షలు...
సాయిలోక్ కాంప్లెక్స్
6/1, అరండల్‌పేట, గుంటూరు.
జిల్లా ప్రకటనలపై
15%
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9912220356, 9912225438

665మంది అంగన్‌వాడీ సహాయకుల తొలగింపు

నరసరావుపేట: ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా విధులకు హాజరుకాని 665మంది అంగన్‌వాడీ సహాయకులను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా స్త్రీ, శిశు, సాంఘిక, సాధికారిత అధికారి కె.ఉమారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు గత నెల 12 నుంచి సమ్మెలో పాల్గొంటున్నారన్నారు. జిల్లాలోని మొత్తం 2,031 సెంటర్లకు గాను 1372 సెంటర్లలో 1299 కార్యకర్తలు, 1253మంది సహాయకులు విధుల్లో చేరారని పేర్కొన్నారు. తొలగించిన వారి స్థానంలో ఖాళీల్ని భర్తీ చేసేందుకు రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేస్తామని ఆమె వెల్లడించారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
తాడేపల్లిలోని మా ప్రముఖ హోటల్ మరియు కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ కావలెను.
1.హోటల్ రిసెప్షనిస్ట్ - 2 No's(Day & Night Shifts)
2.అకౌంటెంట్ - 1 No's(Tally Mandatory)
అకౌంట్స్‌లో 2సం॥ అనుభవం ఉండాలి
3.ఆఫీస్ బాయ్స్ - 2 No's, 4.రూమ్ బాయ్స్ - 2 No's.
LM VENTURES LLP
MKR Regency, Behind SBI Bank, Tadepalli, Guntur Dt. Ph: 7337545333

MOTHER TERESA PHARMACY COLLEGE
Kothuru (V), SATHUPALLY(Md), Khammam District., Telangana State
ESTD : 2009 Ph. : 9505518234
STAFF RECRUITMENT
Applications along with bio-data, Xerox of all certificates & passport size photo are invited from candidates for PRINCIPAL and the following position's.

Departments	Positions
Pharmaceutics, Pharma chemistry, Pharmaceutical Analysis Pharmacology, Pharmacognacy	Professors / Assoc.Prof / Asst.Prof

Applications may send on or before 31.01.2024 to hr@mistech.ac.in
Qualifications and Pay Scale are as per PCI Norms.
Mtpc/Advt/2024, dt.21.01.2024 Secretary & Correspondent

MOTHER TERESA
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
AUTONOMOUS
SATHUPALLY, Khammam District., Telangana State
ESTD : 2001 www.mistech.ac.in Ph. : 9505518234
STAFF RECRUITMENT
Applications along with bio-data, Xerox of all certificates & passport size photo are invited from candidates for PRINCIPAL and the following position's.

Departments	Positions
CSE & CSE(AI&ML)	Professors / Assoc.Prof / Asst.Prof
MBA	Professors / Assoc.Prof / Asst.Prof
ECE	Assoc.Prof / Asst.Prof
Mathematics / Physics / Chemistry / English	Asst.Prof with NET Qualification

Applications may send on or before 31.01.2024 to hr@mistech.ac.in
Qualifications and Pay Scale are as per AICTE Norms.
Mist/Advt/2024, dt.21.01.2024 Secretary & Correspondent

బాలరామునికి పీఆర్కే ప్రత్యేక పూజలు



పీఆర్కే దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

మాచర్ల: అయోధ్య రామమందిరంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంట్లో సోమవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ అయోధ్య రామమందిరం కల 500 ఏళ్ల తర్వాత నెరవేరడం ఎంతో శుభమని పేర్కొన్నారు. రాముని సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొనేందుకు ఇటువంటి కార్యక్రమం జరగడం మంచి పరిణామమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాముని ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీరాముని శోభాయాత్ర

గురజాల : అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం గురజాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంనుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీరాముని చిత్రపటాన్ని ఉంచి పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. జై శ్రీరామ్ నినాదంతో గురజాల మార్మోగింది. పట్టణంలో ఆధ్యాత్మికత నెలకొంది. ప్రతి ఒక్కరూ ఈ శోభాయాత్రలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి రెడ్డిబండ్ల సెంటర్, బ్రహ్మానాయుడు విగ్రహం మీదుగా కనుల పండువగా సాగింది. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో జై శ్రీరాం అంటూ ద్విచక్ర వాహనాలతో ర్యాలీ సందడిగా సాగింది. శోభాయాత్రలో మహిళలు కోలాటం ఆకట్టుకుంది.

ప్రజా సమస్యలకు తొలి ప్రాధాన్యం

స్పందనలో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి



బాధితుడి సమస్య వింటున్న జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎస్పీ రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రజల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. ఎక్కువగా కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, ఉద్యోగ మోసాలు తదితర సమస్యలపై ఫిర్యాదు లొచ్చాయి. వాటికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్పీ అధికారుల్ని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను శ్రద్ధతో నిర్ణీత గడువు లోగా పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. స్పందనకు వచ్చిన ప్రజలకు దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) ఆర్.రాఘవేంద్ర, ఏఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, డీఎస్పీలు కేవీ మహేష్, పల్లపురాజు, బి.ఆదినారాయణ, డీఎస్పీ షరీపుద్దీన్, ట్రైనీ డీఎస్పీ జగదీష్, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రహింసలు పెడుతున్న కుమారుడు

నా కుమారుడు ఇంట్లో ఉండనీయకుండా చిత్రహింసలు పెడుతున్నాడు. అతనిపై చర్యలు తీసుకొని నాకు రక్షణ కల్పించాలి.
– సుబ్బారావు, యడ్లపాడు

డబ్బు ఇప్పించండి

నా వద్ద కొంతమంది అరువుకు పురుగు మందులు తీసుకున్నారు. నాకు పక్షవాతం వచ్చి సరిగా నడవలేకపోతున్నా. వ్యాపారం చేయలేకపోతున్నా. నా పరిస్థితి చూసి వారు డబ్బులు ఇవ్వడం లేదు. వాటిని ఇప్పించి నాకు న్యాయం చేయండి
–వెంకటరావు, పురుగుమందుల వ్యాపారి, ఓబులేశునిపల్లి, దుర్గి మండలం

పాఠశాలలకు పారిశుద్ధ్య సామగ్రి సిద్ధం



సత్తెనపల్లి స్టాక్ పాయింట్‌కు చేరుకున్న బాక్స్‌లు

సత్తెనపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. పల్నాడు జిల్లాలో 1,540 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో మరుగుదొడ్ల పరిశుభ్రతకు పారిశుద్ధ్య సామగ్రిని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఒక్కో మరుగుదొడ్డికి రూ. 8వేల విలువ చేసే సామగ్రిని అందించనుంది.

ఏపీటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం



ఉస్మాన్



శ్రీనివాసరావు

నరసరావుపేట ఈస్ట్: పల్నాడు జిల్లా ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సోమవారం ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా తెలిపారు. పల్నాడు రోడ్డులోని సిద్ధార్థ ఎయిడెడ్ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గ జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ ఉస్మాన్, ప్రధాన కార్యదర్శిగా మక్కెన శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఐదుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులు, మరో ఐదుగురు రాష్ట్ర కౌన్సిలర్లుగా, జిల్లా ఆడిట్ కమిటీ, జిల్లా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి చాంద్ బాషా, పరిశీలకునిగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాదరావు వ్యవహరించారు.

నలుగురికి వాహనాల పంపిణీ

- అందజేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్
- 'జగనన్న బడుగు వికాసం'లో సబ్సిడీపై అందజేత



వాహనాల తాళాలు అందజేస్తున్న కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: జిల్లాలో జగనన్న బడుగు వికాసం కింద నలుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.27లక్షల విలువైన నాలుగు వాహనాలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాంప్రసాదు సోమవారం కలెక్టరేట్‌లో పంపిణీ చేశారు. గతంలో నిర్వహించిన నవోదయం కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న అచ్చంపేటకు చెందిన తురక ఏసురత్నానికి రూ. 9.3లక్షల ట్రాన్స్‌పోర్టు వెహికల్, రెంటచింతలకు చెందిన డేగల రాజేష్‌కు రూ.3.64 లక్షల ఎలక్ట్రికల్ ఆటో, డాకోరి యాకోబుకు రూ.3.64 లక్షల ఎలక్ట్రికల్ ఆటో, చిలకలూరిపేటకు చెందిన నవ్వూరి దుర్గాఅశోక్‌కు రూ. 11.8లక్షల విలువైన కారు అందజేశారు. ఒక్కొక్కరికీ 45 శాతం సబ్సిడీతో ఈ వాహనాలు లభించాయి. కార్యక్రమంలో జిల్లా ఇండస్ట్రియల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్, నవోదయం నోడల్ అధికారి కె. సంజీవరావు పాల్గొన్నారు.

గుంటూరు రేంజ్ పరిధిలో సీఐల బదిలీ

నగరంపాలెం: గుంటూరు రేంజ్ పరిధిలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.

సీఐ పేరు	ప్రస్తుతం	బదిలీ
బి.రమేష్‌బాబు	రేంజ్ వీఆర్, గుంటూరు గుంటూరు జిల్లా	పాత గుంటూరు పీఎస్,
మొగిలి	పాతగుంటూరు పీఎస్,	బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్,
ఎం.హైమారావు	బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్, ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా	బుచ్చిరెడ్డిపాలెం పీఎస్, ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా.
వెంకటసుబ్బారావు	గుంటూరు జిల్లా	ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా
బి.పాపారావు	త్రిపురాంతం సర్కిల్, ప్రకాశం జిల్లా	గూడూరు 1 టౌన్ పీఎస్, తిరుపతి జిల్లా
షేక్ సమిఉల్లాహ	మాచర్ల రూరల్ సర్కిల్, పల్నాడు జిల్లా	దర్శి సర్కిల్, ప్రకాశం జిల్లా
జె.రామకోటయ్య	దర్శి సర్కిల్, ప్రకాశం జిల్లా	రేంజ్ వీఆర్, గుంటూరు
బి.వి.వి.సుబ్బారావు	రేంజ్ వీఆర్, గుంటూరు	గూడ్లూరు సర్కిల్, ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా
కె.అజయ్‌కుమార్	ఎస్సీ, ఎస్టీ సెల్, ప్రకాశం జిల్లా	దిశ -2, ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా
టి.విజయకృష్ణ	రేంజ్ వీఆర్, గుంటూరు	సీసీఎస్, ప్రకాశం జిల్లా
పి.బాలాజీ	సీసీఎస్, ప్రకాశం జిల్లా	రేంజ్ వీఆర్, గుంటూరు
కె.వాసు	మేడికొండూరు పీఎస్, గుంటూరు జిల్లా	సోషల్ మీడియా/ సైబర్ క్రైం సెల్ గుంటూరు జిల్లా
డి.జయకుమార్	కారెంపూడి సర్కిల్, పల్నాడు జిల్లా	మేడికొండూరు పీఎస్, గుంటూరు జిల్లా

ఎస్ఈబీలో అంతర్గత బదిలీలు

సెబ్ గుంటూరు–1 స్టేషన్ సీఐగా విజయ్‌కుమార్, గుంటూరు –2 స్టేషన్ సీఐగా లత

నగరంపాలెం: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ- సెబ్) గుంటూరు–1, 2 స్టేషన్ల సీఐలు బదిలీయ్యారు. ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా గూడూరు సెబ్ సీఐగా విధులు నిర్వర్తించే పి.విజయ్‌కుమార్‌ను గుంటూరు–1 స్టేషన్‌కు బదిలీ చేయగా, ఇక్కడి సీఐ ఎం.రమేష్‌ను ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా గూడూరు సెబ్ సీఐగా బదిలీ చేశారు. ఇక ఒంగోలు సెబ్ సీఐగా విధులు నిర్వర్తించే బి.లతను గుంటూరు–2 స్టేషన్ సీఐగా బదిలీకాగా, ఇక్కడ సీఐ కర్ణను చీరాల సెబ్‌కు బదిలీ చేశారు.

- గుంటూరు–1 స్టేషన్ సీఐ పి.విజయ్‌కుమార్ సోమవారం గుంటూరు బ్రాడీపేటలోని స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సెబ్ జిల్లా ఏఎస్పీ ఎం.వెంకటేశ్వరరావును డీపీఓలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఆయనకు 2012లో సీఐగా ఉద్యోగోన్నతి పొందారు. గురజాల, పెదకూరపాడు, గుంటూరు టౌన్, వెంకటగిరి, ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లాలో సీఐగా విధులు నిర్వహించారు.
- గుంటూరు–2 స్టేషన్ సీఐగా బి.లత సోమవారం ఇన్నర్‌రింగ్ రోడ్‌లోని స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు చేపట్టారు. 2005 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఆమె 2010లో సీఐగా ఉద్యోగోన్నతి పొందారు.

భార్యపై భర్త గొడ్డలితో దాడి

- పురుగుమందు తాగి భర్త ఆత్మహత్య
- దంపతుల మధ్య స్వల్ప వివాదమే కారణం



చికిత్స పొందుతున్న మస్తాన్ బీ



వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ అబ్దుల్ రెహమాన్

పెదనందిపాడు: భార్యాభర్తల మధ్య గొడవ చిలికిచిలికి గాలివానలా మారి ఒకరి మృతికి కారణమైంది. బంధువులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని జరుగులవారిపాలెం గ్రామంలో షేక్ అలీ సాహెబ్ (55), మస్తాన్ బీలు నివాసం ఉంటున్నారు. వారికి ఒక కుమార్తె. దంపతులు తరుచూ గొడవ పడుతుండటంతో పలుమార్లు పెద్దలు రాజీ కుదిర్చారు. అయితే , ఆదివారం రాత్రి ఒంటి గంట సమయంలో భార్యాభర్తలిద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో విచక్షణ కోల్పోయిన భర్త అలీ సాహెబ్ గొడ్డలితో భార్యపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితిలోకి వెళ్లిన మస్తాన్‌బీని బంధువులు చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. దాడి నేపథ్యంలో భయపడిన భర్త అలీ సాహెబ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుమార్తె నాగూర్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

భక్త జనసంద్రమైన వేమవరం

- వైభవంగా కోటి ఒక్కలింగాల ప్రతిష్ట
- మహాకాళేశ్వర, మహాకాళీ, గణపతి విగ్రహాల ప్రతిష్ట
- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు
- ప్రతిష్టకు వచ్చిన నాగసాధువులు



మహాకాళేశ్వరుడు



మహాకాళీదేవి



పూజల్లో పాల్గొన్న నాగసాధువులు

ఫిరంగిపురం: మండలంలోని వేమవరం గ్రామం సోమవారం భక్త జనసంద్రమైంది. గ్రామశివారులో అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ట ముహూర్తానికి కోటి ఒక్క శివలింగాల ప్రతిష్ట, మహాకాళి, మహా కాళేశ్వర, గణపతి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే ఏర్పాటు చేసిన యాగశాలలో వేదపండితులు కొండవీటి కృష్ణమూర్తి, కె.ఆంజనేయశర్మ, రామేశ్వర గురుకుల్‌లు పుణ్యాహవాచనం, పంచగవ్యపూజ, యంత్ర అనుష్ఠానం, పీఠపూజ, ధాతున్యాసం, రత్నన్యాసం, యంత్రస్థాపన, కలశస్థాపన, మహా కుంభాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో గణపతి, చండీ, రుద్రహోమాలు చేశారు. 101 అడుగుల మహాశివలింగం చుట్టూ కోటి శివలింగాల ప్రతిష్ట నిర్వహించి, నూతన విగ్రహాలను అమ్మ చారిటబుల్ వ్యవస్థాపకుడు జ్ఞానప్రసన్న స్వామి చేతులమీదుగా ప్రతిష్ఠకావించారు. పూజల్లో వేదపండితులు ఈశ్వరశర్మ, ఈ.వంశీకృష్ణ, సుధీర్‌శర్మ, అనిల్ కుమార్‌శర్మ, జగదీష్ శర్మ, కార్తీక్ శర్మ, రాకేష్ శర్మ, సుబ్బారావు, హనుమంత్ శర్మలు పాల్గొన్నారు. పలు ప్రాంతాలనుండి అనేక మంది భక్తులు ప్రతిష్ట పూజల్లో పాల్గొన్నారు. రామనామం గానం చేశారు. కోటి ఒక్కలింగాలను దర్శించుకొని పూజలు చేశారు. ఉత్తరాఖండ్, వారణాశి ప్రాంతాల నుంచి నాగ సాధువులు ప్రతిష్ట కార్యక్రమ పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు రుద్రాక్షలు అందజేశారు. వారిని పలువురు భక్తులు దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠకువచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు. ట్రస్టు వలంటీర్లు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో, స్వామివార్లను దర్శించుకునేందుకు సహకరించారు. గ్రామంలో ప్రతిష్ట కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు వసున్నారని వారికి అవసరమైన తాగునీటి వసతి, పారిశుద్ధ్య చర్యలు పంచాయతీ సిబ్బందితో చేయించినట్లు కార్యదర్శి రాధాకృష్ణమూర్తి తెలిపారు. నుదురుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యురాలు ఫరీనా బేగం తెలిపారు.

24,25 తేదీల్లో అందుబాటులో మైనార్టీ కమిషన్ సభ్యులు

మంగళగిరి: పట్టణంలోని గౌతమబుద్ధా మార్గంలో ఉన్న రాష్ట్ర మైనార్టీ కమిషన్ కార్యాలయంలో సభ్యులు ఈ నెల 24,25 తేదీల్లో అందుబాటులో ఉంటారని కమిషన్ చైర్మన్ డాక్టర్ కె ఇక్బాల్ అహ్మద్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధ, గురు వారాలలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. మైనార్టీల క్యాటగిరి కింద వచ్చే ముస్లింలు, జైనులు, సిక్కులు, పారశీకులు తమ సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చన్నారు. కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్ ఖాన్, వైస్ చైర్మన్ డాక్టర్ అదిపి జాషువా డానియల్, సభ్యులు సయ్యద్ హిదాయతుల్లా, షేక్ సైపుల్లా, జితేందర్ జిత్ సింగ్‌లకు సమస్యలను రాతపూర్వకంగా అందజేసి పరిష్కారం పొందాలన్నారు.

'రాజీ' కేసులకు గొప్ప అవకాశం

నెహ్రూనగర్: జాతీయ లోక్ అదాలత్ మార్చి 9న జరగనున్న నేపథ్యంలో రాజీపడదగ్గ క్రిమినల్, భాగ పంపిణీ, ఇతర సివిల్ కేసులను రాజీ చేసుకునేందుకు కక్షిదారులకు గొప్ప అవకాశమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి. పార్థసారథి తెలియజేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు క్యాలెండరు యాక్టివిటీస్‌లో భాగంగా సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పార్థసారథి మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించటం ద్వారా ప్రజలకు చట్టాల గురించి తెలియజేయటమే ముఖ్య ఉద్దేశమన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవటం ద్వారా కక్షిదారులు తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకున్నవారు అవుతారన్నారు. మార్చి 9న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలావతి మాట్లాడుతూ న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, కక్షిదారులందరూ జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కక్షిదారులకు విద్యా హక్కు చట్టం గురించి వివరించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలతో పనిచేయించటం నేరమని, పిల్లలందరూ చదువుకునేలా పెద్దలందరూ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ డైరెక్ట్ 10th సింగిల్ సిట్టింగ్‌లో ఇంటర్ (అన్ని గ్రూపులు) 4 నెలలలో పూర్తి చేసుకునే సువర్ణ అవకాశం సంప్రదించండి. లక్ష్మీపురం మెయిన్‌రోడ్డు గుంటూరు. 9542542110
■ Online Practice Tests for all Subjects, English Classes, 1st Line, Srinagar, Guntur. Cont: 9494470731
■ Provides IPE, NEET, Mains and Advanced tution for Maths, Physics, Chemistry subjects. ✆9866115387

ONE SITTING
■ One Sitting, 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc, MBA, BBA, BCA, B.Tech, Diploma, Agriculture, Pharmacy, Nursing (for dropouts / backlogs) from UGC recognised universities. Exams in February / March. Cont : 73383 76874

REAL ESTATE
■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, వెనిగండ్ల, అవతరప్పాడు, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, వంతేరు, కాజా మార్కెట్టైనా ప్లాట్స్ ఇ/కొ. సంజీవరెడ్డి ప్లాట్స్ మార్కెటింగ్. 9492770739

HOUSE FOR SALE
■ బాపట్ల మెయిన్ రోడ్-హైవే మధ్యరోడ్డు ప్రక్కన పటేల్‌నగర్, 1వలైన్‌లో బి.జె.పి.ఆఫీసు ప్రక్కన 5.5సెంట్ల విస్తీర్ణములో రెండు అంతస్థుల దాబా అమ్మకం. 9949843944

PLOT FOR SALE
■ 300 చదరపు గజముల ఖాళీ స్థలము (దక్షిణ ఫేసింగ్) చిలకలూరిపేట-చీరాల రోడ్డులో నరసింహ స్వామి గుడి దగ్గరలో అమ్మకం కలదు గృహ ములకు గోడౌన్లకు అనుకూలమైనది. 94903 19847
■ వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు మున్సిపాలిటీ పరిధి ఇన్నర్ రింగ్‌రోడ్డు (గోర్లవారిపాలెం)లో తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్స్, రాజధాని నుండి 200 అడుగుల రోడ్డును అనుకొని నూతన వెంచర్ CRDA ప్లాట్లు కలవు. 75% బ్యాంకు లోను సదుపాయం కలదు. 9912342199, 7661014341
■ ఆఫర్ కనిగిరిలో గల మా ఎర్రచందన ఫామ్ ల్యాండ్ 5సెంట్స్ 20 మొక్కలు రూ.2 లక్షలు. 11సెంట్స్ 40 మొక్కలు రూ.3.5 లక్షలు /22 సెంట్స్ 90 మొక్కలు రూ. 6.5 లక్షలు స్పాట్ రిజిస్ట్రేషన్ లిమిటెడ్ ఆఫర్ EMI సౌకర్యం కలదు.✆7396929808

TOLET COMMERCIAL
■ నరసరావుపేట రావిపాడురోడ్‌లో గల 3900చ॥గ॥ గల బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, షోరూం, ఆఫీసులకు, బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును✆8639651682

SERVICES
GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

WANTED
■ ప్రముఖ హౌస్‌కీపింగ్ కంపెనీ నందు పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు (Male వర్కర్స్) అర్జెంటుగా కావలెను. వ.30 సం॥లోపు, మంచిజీతం✆7901228899
■ గుంటూరుసిటీలో పనిచేయుటకు Ex.సర్వీస్ మెన్ & సివిల్‌సెక్యూరిటీఆఫీసర్ కావలెను. ఏ.డిగ్రీ, 12గం॥ డ్యూటీ-20000, 4సెలవులు, EPF, ESI కలదు. వ.30-45సం✆8502087373, 7207773125
■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు మేనేజర్ కావలెను. పంప్ బాయ్స్ & గర్ల్స్ P/T, F/Tకలదు✆7799689889, 8074546302
■ MLTల్యాబ్ టెక్నీషియన్స్, ANM, GNM నర్సులు, రిసెప్షనిస్ట్‌లు, PROలు కావలెను. సంప్ర॥ గాయత్రి హాస్పిటల్, ఓల్డ్‌క్లబ్‌రోడ్, గుంటూరు✆8008999100
■ ప్రముఖ కంపెనీ నందు పర్మినెంటుగా జాబ్ చేయుటకు యువతి/ యువకులు కావలెను. అర్హత: 7th-డిగ్రీ, P/F జీతం: 18000 to 25000/- రూం+ మీల్స్, స్పాట్ జాయినింగ్. 9440817759
■ గుంటూరులోని మా రియల్‌ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ Male/ Female కావలెను. మంచి జీతం+కమీషన్. 9912342199, 7661014341
■ గుంటూరులోని ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీలో ఫీల్డ్ ఆఫీసర్స్ & లక్ష్మీపురంలోని హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు కావలెను. డ్యూటీ 8 గంటలు, జీతం:10k, వీక్లీ ఆఫ్. 9014799522
■ Wanted Male Administrative Officers / Vice Principals. Qualification Any Degree/ B.Tech/P.G. Age: 30 to 45, Must be Married, 5 years Experience in Education or Any Other Sector, Salary upto: 30,000/- Place of Work Guntur. Master Minds. Contact: 91000 24059
■ M/F టెలికాలర్స్, సూపర్‌వైజర్స్, సిస్టమ్ ఆపరేటింగ్, మార్కెటింగ్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్, లేడీ HR రిక్రూటర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్. ✆ 6305756663, 9398707374
■ Wanted experienced female tele callers and office boy for an educational consultancy in lakshmipuram sal: 10-15k Qul: degree. cont: 9985145353
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. వివరాలకు: మీ పేరు, అడ్రస్ వాట్సాప్ చేయగలరు. 7032856389
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ /వాట్సాప్ చేయగలరు. 9177738926

■ తెనాలిలోని ప్రముఖ పిజ్జా అవుట్‌లెట్‌లో సహాయకులు కావలెను. అర్హత: 10th పాస్/ఫెయిల్ ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9948625566
■ Wanted Sales executives for Nexa Car Showroom in Guntur. Experience / Fresher in Sales can Apply. 9100787054
■ గుంటూరులోని శ్రీమంతుల ఇళ్లలో పని చేయుటకు ఆడ/మగ వారు 24/7 వర్క్ చేయుటకు కావలెను. జీ:16000-20000, ఫ్రీరూమ్+ భోజనం ✆9392442511, 9010996160
■ Wanted Sales Girls Qly:10th / Inter Timings: 9.30am to 9.30pm, Salary : 10k, JKC College, Main Road, Guntur. Contact: 9642859573
■ బాలాజీ గ్రూప్స్, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5వేలు కమీషన్ ✆ 92814 52843, 92814 52828
■ రామకృష్ణ గ్రూప్స్, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5వేలు కమీషన్ ✆ 6281208567, 8247450643
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329.
■ P&G Company (Vicks, Tide, Gillette) కంపెనీలో నరసరావుపేటలో పనిచేయుటకు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Salary 13K to 15K with any Degree (Two Wheeler Mandate). గుంటూరు, గురజాల, సత్తెనపల్లిలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Salary 15K + Attractive Incentives, with any Degree (Two Wheeler Mandate). గుంటూరు, గురజాల, నరసరావుపేట, తెనాలిలో డెలివరీ బాయ్స్ /మర్చండైజర్స్ with 10th Qualifiction. Salary 13K + Attractive Incentives. ✆ 82973 12348, 95812 34542, 95812 34504
■ హరేకృష్ణ హౌసింగ్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18 K. ఫోన్: 9640258889 / 9640468889.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనకు G.S.T. 5% అదనం
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారుల నుంచి వస్తువులు కొనుగోలు చేసే ముందు, బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేసేటప్పుడు పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.